క్లుప్తంగా

ఘనంగా గంధోత్సవం



షావలి దర్గా వద్ద ప్రార్థనలు

ఆమనగల్లు: హజ్రత్ సయ్యద్ జలాలుద్దీన్ షావలి గంధోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన మీర్జా అలీ బేగ్, సయ్యద్ ఖలీల్, మౌజం, చాంద్‌పాషాల ఇంటి నుంచి ఉత్సవం ప్రారంభమైంది. అనంతరం ముస్లిం నాయకులు, యువకులు పట్టణ వీధుల్లో గంధం ఊరేగింపు నిర్వహించారు. అనంతరం హజ్రత్ సయ్యద్ జలాలుద్దీన్ షావలి దర్గాలో సమర్పించారు. కార్యక్రమంలో ముస్లిం నాయకులు మహ్మద్ మసూం, జబ్బార్, జలాల్, షర్ఫుద్దీన్, ఖాదర్‌ఖాద్రి, షేక్ అహ్మద్, రజాక్, మజీద్ ఖురేషి, జహంగీర్, షఫీయుల్లా, మహబూబ్ ఖురేషి, కరీం, ఇస్మాయిల్, అజీం, హనీఫ్ పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

హయత్‌నగర్: సాంకేతిక విద్యలో అనేక మార్పులు వస్తుంటాయని, విద్యార్థులు ఎప్పటికప్పుడు తమ ప్రతిభను మెరుగు పరుచుకోవాలని తెలంగాణ విద్యామండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి సూచించారు. పుస్తకాలతో పాటు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే వెబ్‌సైట్‌ల సహాయాన్ని తీసుకోవాలని చెప్పారు. పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీలోని తట్టిఅన్నారం శ్రేయాస్ ఇంజినీరింగ్ కళాశాల వార్షికోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హృదయ్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ ఏడాది 484 మంది విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్ కల్పించామని, రూ.10 లక్షల వార్షిక వేతనంతో కంపెనీలు వారిని ఎంపిక చేసుకున్నాయని తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతుల వినయ్‌కుమార్‌రెడ్డి, సెక్రెటరీ చింతల రవీంద్రనాథ్ యాదవ్, సీఈఓ శరత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

తలకొండపల్లి: తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో, ఏఐటీయూసీ నేతృత్వంలో ఆదివారం కన్‌స్ట్రక్షన్ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చందూ, ప్రధాన కార్యదర్శిగా పెరుమాళ్ల కుమార్, ఉపాధ్యక్షులుగా శ్రీను, దీప్లా, బాలయ్య, వెంకటేశ్‌లను నియమించారు. రాష్ట్ర నాయకుడు పర్వతాలు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉంటా..

తుర్కయంజాల్: తుర్కయంజాల్ రెవెన్యూ సర్వే నంబర్ 240, 241, 242లోని ప్లాట్లు, ఇళ్ల యజమానులకు అండగా ఉంటానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ఆదివారం ప్లాట్ల యజమానులు ఎమ్మెల్యేను కలిసి సమస్యను వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఆయన.. న్యాయ పరంగా పోరాటం చేయాలని, అందుకు అవసరమైన సహాయం చేస్తానని హామీనిచ్చారు. అదే విధంగా 40 ఏళ్ల క్రితమే లేఅవుట్ వేయడంతో ప్లాట్లుగా మారాయని, దీనిని రాజమ్మ తరఫు వారికి రిజిస్ట్రేషన్ చేయవద్దని తహసీల్దార్ సుదర్శన్ రెడ్డికి ఫోన్‌ద్వారా సూచించారు. మాజీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ ఐలయ్య, నాయకులు ధన్‌రాజ్ గౌడ్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

ఇబ్రహీంపట్నం: బాగాయత్ రామారావు జ్ఞాపకార్థం ఇబ్రహీంపట్నంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు వంద మందికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. నిర్వాహకులు బాగాయత్ నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఇందిరాల రమేష్, వైద్యులు పవన్‌కుమార్, రేఖ పాల్గొన్నారు.

నూతన నియామకం

ఇబ్రహీంపట్నం: కుర్మ, యాదవ సంఘం ఎలిమినేడు గ్రామ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మహేందర్, ఉపాధ్యక్షులుగా కొట్టముల మహేందర్, కోశాధికారిగా కోలన్ రాజు, ప్రధాన కార్యదర్శిగా పట్నం బాష, కార్యదర్శిగా సుల్తాని బాష, కార్యవర్గ సభ్యులను నియమించారు.

ఎస్‌ఎఫ్‌ఐ కమిటీ ఎన్నిక

ఇబ్రహీంపట్నం: సీపీఎం అనుబంధ విద్యార్థి సంఘం ఎస్‌ఎఫ్‌ఐ పోల్కంపల్లి గ్రామ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నామని ఆ శాఖ జిల్లా నాయకుడు స్టాలిన్ తెలిపారు. అధ్యక్షుడిగా వి.చరణ్, కార్యదర్శిగా పి.శ్రీహరి, ఉపాధ్యక్షులుగా వికాస్, సంజయ్, కార్తీక్, శివ, శంకర్, భగత్, ఈశ్వర్, సహాయ కార్యదర్శులుగా అర్జున్, వి.కార్తీక్, ప్రకాష్‌కారత్, కౌశిక్, నవీన్, వరప్రసాద్‌లను నియమించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు నర్సింహ్మ, యాదయ్య, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



కడ్తాల్: మైసిగండి మైసమ్మ ఆలయంలో పూజల అనంతరం పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను రామాలయానికి తీసుకెళ్తున్న ఆలయ నిర్వాహకులు



మంచాల: రంగాపూర్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు



కడ్తాల్: ఉత్సవంలో భాగంగా మైసిగండి రామాలయ ప్రాంగణంలో మొక్కలు నాటిన ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కమనీయం.. రాములోరి కల్యాణం

శ్రీరామ నవమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. నవమిని పురస్కరించుకుని సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం, ఆమనగల్లు తదితర ప్రాంతాల ఆలయాలు, పరిసర ప్రాంతాలు శ్రీరామ నామంతో మారుమోగాయి. భక్తజనంతో కళకళలాడాయి. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య జరిగిన రాములోరి కల్యాణ క్రతువును కనుల పండువగా వీక్షించారు. కడ్తాల్ మైసిగండి శివరామాలయంలో స్వామివారి పెళ్లికి.. ప్రభుత్వం తరఫున దేవాదాయ ధర్మాదాయ శాఖ ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలను సమర్పించింది. కల్యాణం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు, భక్తులకు అన్నదానం చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



మాడ్గుల: కోల్కులపల్లిలో ఉత్సవ విగ్రహాలను కల్యాణ వేదికకు తీసుకొస్తున్న నిర్వాహకులు



తలకొండపల్లి: కల్యాణ మహోత్సవం



హయత్‌నగర్: పెద్దఅంబర్‌పేట్‌లో..



ఇబ్రహీంపట్నం: ఎలిమినేడులో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



కడ్తాల్: మైసిగండి రామాలయంలో తాళిబొట్టును చూపిస్తున్న వేదపండితుడు (ఇన్‌సెట్‌లో) ఉత్సవ మూర్తులు



యాచారం: మొండిగౌరెల్లిలో దేవతామూర్తులకు తలంబ్రాలు పోస్తున్న నిర్వాహకులు



యాచారం: నస్దిక్‌సింగారంలో రాములవారి పెళ్లి



తుర్కయంజాల్‌లో.. డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య



హయత్‌నగర్: తొర్రూరులో పట్టు వస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



అబ్దుల్లాపూర్‌మెట్: కవాడిపల్లి కోదండ రామచంద్రస్వామి ఆలయంలో..



కడ్తాల్: మైసిగండి రామాలయంలో సీతారాములపై తలంబ్రాలు పోస్తున్న భక్తులు



ఇబ్రహీంపట్నం: ఈశ్వరాంజనేయ సన్నిధిలో రాములోరి కల్యాణం



ఇబ్రహీంపట్నం: ఈశ్వరాంజనేయ ఆలయంలో అన్నప్రసాదం పంపిణీ



ఇబ్రహీంపట్నం: ఆదిబట్లలో..



ఆమనగల్లు: సీతారాముల కల్యాణోత్సవంలో భక్తులు

14 వరకు సామాజిక న్యాయ వారోత్సవాలు



జెండా ఆవిష్కరణలో సీఐటీయూ నాయకులు

మంచాల: ఈ నెల 14 వరకు సామాజిక న్యాయ వారోత్సవాలు నిర్వహించాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని లోయపల్లి గ్రామంలో సీఐటీయూ అఖిల భారత వ్యవస్థాపక అధ్యక్షుడు కామ్రేడ్ బీటీ రణదీవే వర్ధంతిని పురస్కరించుకుని వారోత్సవాలు నిర్వహించారు. సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రణదీవే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐక్య పోరాటం నినాదంతో సీఐటీయూ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఆ సంఘానికి మొదటి అధ్యక్షుడిగా 1970లో రణదీవే ఎన్నికయ్యారని తెలిపారు. కార్మికుల సమస్యలు, వారి హక్కుల సాధన కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. అలా పోరాడి తెచ్చుకున్న హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆరోపించారు. అన్ని రంగాల కార్మికులు ఐక్యంగా పోరాడి, హక్కులను సాధించుకునే దిశగా పోరాడాలని సూచించారు. అప్పుడే రణదీవేకు నిజమైన నివాళి అని వివరించారు. వారోత్సవాల్లో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు పాండు, సుధాకర్, వెంకటయ్య, వెంకటేశ్, లింగం, శేఖర్, శంకరయ్య, కృష్ణ, కుమార్, సాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ఆమనగల్లు: పట్టణంలోని శ్రీ సాయి ఆప్టికల్స్‌లో సికింద్రాబాద్ పుష్పగిరి కంటి ఆస్పత్రి సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వైద్య సహాయకులు కొత్ర మల్లేష్, శ్రావణిల ఆధ్వర్యంలో 142 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 68 మందిని కంటి ఆపరేషన్ల నిమిత్తం పుష్పగిరి ఆస్పత్రికి తరలించారు. కార్యక్రమంలో సిబ్బంది గీత, షబానా పాల్గొన్నారు.



ఆపరేషన్ నిమిత్తం పంపుతున్నవారితో వైద్య సహాయకుడు మల్లేశ్

వైభవంగా శిఖర ప్రతిష్ఠాపన



ఉత్సవాల్లో టాస్క్ సీఓఓ రాఘవేందర్‌రెడ్డి తదితరులు

కడ్తాల్: మండల పరిధి గానుగుమార్లతండాలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయస్వామి ఆలయంలో శిఖర ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలకు టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్ గుప్తా, జెడ్పీటీసీ మాజీ సభ్యుడుదశరథ్‌నాయక్, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు మోత్యానాయక్, శంకర్‌నాయక్, శ్రీనివాస్ రెడ్డి, బీక్యానాయక్, నర్సింహ, హన్మానాయక్, సేవ్యా, రాజు, మునేశ్, రమేశ్ ఉన్నారు.

బీజేపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

- కమలనాథులు
- ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవం
- రెపరెపలాడిన కాషాయ జెండా

ఇబ్రహీంపట్నం: రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని బీజేపీ నాయకులు అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం కమలనాథులు ఇంబ్రహీంపట్నం, మండల పరిధి గ్రామాల్లో పార్టీ కార్యాలయాలు, కూడళ్లలో కాషాయం జెండాలు ఆవిష్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. దేశాన్ని వికసిత్ భారత్‌గా తీర్చిదిద్దడమే ప్రధాని మోదీ ధ్యేయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి, రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు ముత్యాల మహేందర్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో, పార్టీ మండల అధ్యక్షుడు గోదాల శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోచారం గ్రామంలో పార్టీ జెండాలను ఎగురవేశారు.

మాడ్గులలో..

మాడ్గుల: భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రంతో పాటు నాగిళ్ల గ్రామంలో ఆ పార్టీ శ్రేణుల ఘనంగా నిర్వహించారు. పార్టీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లేశ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రఘుపతి గౌడ్, నాయకులు జంగయ్య, శ్రీనివాస్, రవి, శివలింగం, సత్యనారాయణ, మధు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు కాషాయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు రవిగౌడ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. పార్టీ జిల్లా నాయకులు పాండు, రాజు, యువమోర్చా రాష్ట్ర నాయకుడు నీలకంఠం పాండు, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ అనిల్, మండల నాయకులు హరికాంత్, శాంతాకుమారి, యాదయ్య, నర్సింహ, శ్రీశైలం, శ్రీను, బాలకృష్ణ పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం: మున్సిపాలిటీ కేంద్రంలో జెండా ఆవిష్కరించిన కమలనాథులు



మాడ్గుల: నాగిళ్లలో..



యాచారంలో..

ఆమనగల్లులో..

ఆమనగల్లు: బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆమనగల్లు పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ రహదారి రాజీవ్‌చౌరస్తాపై పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రంరెడ్డి కాషాయ జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దుర్గయ్య, బీజేపీ కౌన్సిల్ సభ్యుడు లక్ష్మణ్, నాయకులు నర్సింహ, చెన్నకేశవులు, కృష్ణయాదవ్, రవిరాథోడ్, ప్రశాంత్, శ్రీనివాస్, బుచ్చయ్య, ఆనంద్, మహేశ్, శ్రీశైలం, రాఘవేందర్, మల్లేశ్‌యాదవ్, శ్రీనుయాదవ్ ఉన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ మండల అధ్యక్షుడు మహేశ్ దోనాదుల ఆధ్వర్యంలో కాషాయ జెండాను ఆవిష్కరించారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వీరయ్య, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయిలాల్ నాయక్, బీజేవైఎం అధికార ప్రతినిధి భగీరథ్, నాయకులు రాందాస్‌నాయక్, మాన్యనాయక్, వెంకటేశ్, సాయిప్రభు, కుమార్, శ్రీను, మహేశ్, సురేశ్, విక్రమ్, రవి, రాజ్‌కుమార్, రాజునాయక్, జగన్, వెంకటేశ్ ఉన్నారు.

యాచారంలో..

యాచారం: బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ కాషాయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ దళిత మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొప్పు బాష, నాయకులు రవీందర్‌రెడ్డి, నడుకుడి కృష్ణ, జంగయ్యగౌడ్, విజయ్‌నాయక్, రమేష్ పాల్గొన్నారు.



తలకొండపల్లి: మండల కేంద్రంలో..



ఆమనగల్లులో బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న విక్రంరెడ్డి



కడ్తాల్‌లో..